## 3

# ఇహలోక గృహానికి పరలోక సహాయం

### (1 రాజులు 17:8-16)

అగ్ని గుండం ద్వారా వెళ్ళడం అనే ఉదాహరణ వివరణ బైబిల్లో తరచుగా వాడ బడింది. లోహాలను కరిగించే అగ్ని కీలకాలనుండి చెలరేగే తెల్లని రంగు రంగు వాయువులను గూర్చి వూహించుకుందాం. లోహాన్ని కరిగించునప్పుడు ఆ మష్టు పైకి తేలుతున్న కొద్ది దాన్ని తొలగిస్తూ ఉంటారు. ఆ లోహపు ద్రావణం వెంటనే నూనెలోగాని ఉప్పు నీటిలోగాని వేయబడుతుంది. అలా ఆ వేడివేడి లోహాన్ని ద్రావణంలోకి వేస్తువప్పుడు చుయ్ చుయ్ ... మంటూ భయంకరమైన శబ్దం వస్తుంది. ఎంతో బాధాకరమైన అనుభవం అన్నట్టు ఆ పెద్ద అరుపు లేక శబ్దం ద్వారా మనం గ్రహిస్తాం. ఈ విధంగా లోహపు శుద్ధి జరిగిన పిదప ఆ లోహం ఎంతో కాలం ఉండేదిగా, దేనికైనా తట్టుకొంటూ, ఎంతో ఉపయోగకరమైనదిగా, విలువైనదిగా నిలిచి పోతుంది. మరి అది యింత స్థాయికి రావాలంటే గొప్ప అగ్ని పరీక్షకు తట్టుకోవాలి.

ఎవరైనా ఈ రోజున గొప్ప అగ్ని పరీక్షలను ఎదుర్కుంటున్నాడంటే అది గృహం అనే చెప్పాలి. ఒక సగటు గృహం అనేది ఎలా ఉండాలో బైబిలు చెబుతుంది: అది జీవితాంతం ఉండవలసిన వివాహ వ్యవస్థను ఆధారం చేసుకుంటుంది (మత్తయి 19:3–9); ఇది ప్రేమ అన్యోన్యతల ప్రోత్సాహభరితమై యుండాలి (ఎఫెసీయులకు 5:22–33; 6:1–4). ఏదియెలాగున్న, ఈ రోజున సమాజంలో అనేకమైన వత్తిడులు ఆటంకాలవల్ల గృహం పతనమయ్యేటంతగా పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఒక ప్రక్క వివాహం, మరో ప్రక్క గృహ కుటుంబ సంబంధ బాంధవ్యాలకు లభిస్తున్న గౌరవ ప్రతిష్ఠలు సున్నా. మన సహవాసులు విడాకులు, "విచ్చలవిడి" జీవితాలు ఎంతో గొప్పవోనంటున్న సంఘాలతో మనలను దారిమళ్ళిస్తున్నారు. వివాహ వ్యవస్త గృహస్త జీవితం అన్న గంభీర విషయాలను యిహలోక భౌతిక విషయాలు నిర్వీర్యం చేస్తున్నాయి. దీని ఫలితంగా, నిరాశాపూరితమైన, విచ్ఛిన్నమైన, ఒంటరి కుటుంబాలు సంబంధాలు చోటు చేసుకున్నాయి.

ఈ భయంకర అగ్ని పరీక్షలగుండ అనేక కుటుంబాలు ఈ రోజున వెళుతున్నాయన్నదే చాలా చెడ్డ వార్త అని చెప్పాలి. ఇంకా శుభవార్త ఏమంటే ఈలాంటి అగ్ని పరీక్షలకు తట్టుకొని బైటపడిన కుటుంబాలు స్థిరపడి, బలపడి, అంచెలంచెలుగా గొప్ప విలువగల కుటుంబాలుగా స్థిరపడిపోయున్నాయి!

ఇక్కడ "సారెపతు" అనే మాటకు "కొలిమి" లేక "కరిగించు మూస" అని అర్థం వస్తుంది. దేవుని దగ్గరనుండి జారీ అవుతున్న ఆజ్ఞలకోసం ఏలీయా కనిపెట్టింది ఈవూరినుండే. ఈ గ్రామానికి, ఈ పేరు రావడానికి కూడ కారణమేమంటే ఆ గ్రామ సమీపంలో లోహపు శుద్ధి

కర్మాగారం ఉన్నది కాబట్టి ఒక విధంగా చెప్పాలంటే ఏలీయాకు కూడ ఈ సారెపతు గ్రామం ఒక అగ్ని కొలిమిలా తారసపడింది. ఎందుచేతనంటే, రెండు సంవత్సరాల పాటు ఏలాంటి పనీపాట లేకుండ ఆ గ్రామంలో దాగియుండవలసి వచ్చింది కాబట్టి. ఇది ఒక కొలిమిగా అతనికుండడానికి తోడైన మరో పరిస్థితి ఏమంటే, అతను నివాసమున్న ఆ చిన్న గృహం (1 రాజులు 17:8–34).

ఆ గృహాన్ని గురించి, అతడు ఎదుర్కున్న యిబ్బందుల గురించియు, దేవుడెలా సహాయ మందించాడో అన్న విషయాల గురించి కొంత చర్చించుకుందాం.

## పరలోకపు పరామర్శ

కెరీతు వాగు ఎండిపోయిన పిమ్మట ఏలీయా ఏమి చేశాడు?

> అంతట యెహోవా వాక్కు అతనికి ప్రత్యక్షమై యిలాగు సెలవిచ్చెను – నీవు సీదోను పట్టణ సంబంధమైన సారెపతు అను ఊరికి పోయి అచ్చట ఉండుము; నిన్ను పోషించుటకు అచ్చటనున్న యొక విధవరాలికి నేను సెలవిచ్చితిని (1 రాజులు 17:8, 9).

ఇక్కడ వాక్యమేమని చెబుతుందంటే, "నిన్ను పోషించుటకు నేను ఒక విధవరాలికి *సెలవిచ్చితిని.*" ఇక్కడ ఏమని అర్థమవుతుందంటే నీకోసం అన్ని ఏర్పాట్లు సవ్యంగా చేయబడినవి. ఏలీయా చేరుకునేసరికి అన్నీ సిద్ధంగా ఉంటాయి అని, కాని అలా కాలేదు సుమా! ఒక వేళ దాని అంతరార్థం "నేను ఒక విధవరాలిని ఎంపిక చేసుకున్నాను, నీ *ద్వారా* ఆమెకు ఆజ్ఞలు జారీచేస్తాను" (అంటే గతాన్ని గూర్చిన ప్రవచనం లాగ).

KJV అనువాదం ఏమని చెబుతుందంటే, "నేను నిన్ను పోషించుటకు ఒక *విధవరాలికి* ఆజ్ఞాపించాను" అని. ఇది ఆదిమ హెబ్రీ భాష మూలార్థంగా ఉంటుంది. "విధవరాలైన స్త్రీ" అని వాడడం ఆంగ్ల భాషలో వాడడం కొంత అతిగా వాడినట్లుంటుందిగాని ప్రాచీన బాషల్లో కాదు. ఇక్కడ ఆమె ఒక దిక్కుమాలిన అభాగ్యురాలుగా చెప్పబడింది. ఆమె ఒక స్త్రీ *మరియు* ఆమె కడుపునింపడానికి కష్టించి *ఆదుకునేవారెవరూ* లేరు.

10వ వచనంలో ఏలీయా ఏం చేశాడో చెప్పబడింది: "అతడు లేచి సారెపతునకు పోయెను." ఏలీయా దాదాపు డెబ్బై అయిదు నుండి వందమైళ్ళు శత్రు ప్రాంతంగుండా వెళ్ళవలసి వచ్చింది. అదంతా బయలు మతానికి సంబంధించిన ప్రాంతం. సారెపతు సముద్ర తీరమైన తూరు సీదోనులకు మధ్యవున్నది. పదిహేను నిమిషాలు నడిచాడంటే సీదోను పట్టణం తగులుతుంది, అది యెజెబెలు యొక్క స్వంత పట్టణం. ఏలీయా మాత్రం ఏవిధంగా వాదించలేదు, ఏలావున్నా; అతడు అక్కడికి వెళ్ళినాడు.

"అతడు పట్టణపు గవిని యొద్దకు రాగా అక్కడొక విధవరాలుండెను" (10బి వచనం). అతడు ఎదురు చూస్తున్న వ్యక్తి ఆమె అని ఏలీయాకు ఎలా తెలుసు? బహుశ ఒక దైవిక సందేశంవలన గాని, లేదా ఆమె వేసుకున్న "విధవరాలి వస్త్రాలవల్ల గాని,"[1] లేదా అతను పెట్టిన పరీక్షవల్లగాని, ఏదెలావున్నా, తనను పోషించడానికి దేవుడు సిద్ధంచేసిన వ్యక్తిని ఏలీయా మొట్టమొదటిగా చూచాడు. ఇవన్నీ దేవుని ఏర్పాట్లు కాదంటారా?

అయినప్పటికి, విధవరాలు ఏమి చేయుచుండెను?

> ఒక విధవరాలు అచ్చట కట్టెలు ఏరుచుండుట చూచి; ... అందుకామె, ... తొట్టిలో పట్టెడు పిండియు బుడ్డిలో కొంచెము నూనెయు నాయొద్దనున్నవే గాని అప్పమొకటైనను లేదు; మేము చావకముందు నేను ఇంటికి పోయి వాటిని నాకును నా బిడ్డకును సిద్ధము చేసికొనవలెనని కొన్ని పుల్లలు ఏరుటకై వచ్చితిననెను (10సి, 12 వచనాలు).

దేవుడు సారెపతులో కూడ వర్షం లేకుండ చేశాడు (14వ వచనం). యితర ప్రాపంచిక రచయితలు కూడ కరవు ఫేనీకేవరకు ప్రాకి పోయింది అని వ్రాస్తున్నారు. ఫేనీకేనుండి వెలువడిన చెడుగు ఇశ్రాయేలీయులను అవినీతికి గురిచేసింది; అందువల్ల అదికూడ శ్రమపడటం ఎంతైనా సబబుగా ఉంటుంది.

ఇక్కడ ఆ విధవరాలు చావకముందు చేస్తున్నపని ఏదో నాల్గు కట్టె పుల్లలు ఏరుకోవడమే. ఆమె ఈ కట్టెలు ఏరుకుంటున్నప్పుడు ఆమె కుమారుడు ఎక్కడున్నాడు? మత్తుగా పడుకొని ఆమె తిరిగి వచ్చేవరకు ఎదురు చూస్తూ ఉండియుంటాడు. ఆమె మనసులో మాత్రం ఆ రోజు ఆమెకు ఈ భూలోకంతో ఆఖరి రోజుగా ఉంది.

సారెపతు రావడానికి ఏలీయా డెబ్భై అయిదు నుండి వందమైళ్ళ సుదీర్ఘమైన కష్టతరమైన, గుండెలు అవిసిపోయేటంత ప్రయాణం చేయవలసి వచ్చింది. తీరా యింత దూరం వచ్చింతర్వాత తను పూహించిన దానికంటె అధ్వాన్నంగా ఉన్నాయి పరిస్థితులు, నీవు గనుక వేరే క్రొత్త స్కూలుకు వెళ్ళాలన్నాగాని, క్రొత్త ఉద్యోగానికి వెళ్ళాలన్నాగాని, ఎలాంటి పనికి మాలిన పరిస్థితులనైనా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండగలవా? "పరిస్థితులు చెడ్డగా ఉంటా యేమో!" అని నీ మనసులో నీవు అనుకొనియుండవచ్చు. కాని నీవు అక్కడికి వెళ్ళినప్పుడు నీవనుకున్న దానికంటె అధ్వాన్నంగా పరిస్థితులున్నాయి.

ఓ! ఏలీయాగారు, సారెపాతుకు మీకు స్వాగతం సుస్వాగతం!

సరే, మరలా మనం మన గమనాన్ని ఈ విధవరాలి వైపుకు మళ్ళిద్దాం. నా ఊహ ఏమంటే బహుశ ఆమె కొంత వరకు యౌవనవతియై యుండవచ్చని. బహుశ కన్నకొడుకుని ఆమె ఎత్తుకొనే ఉండి యుండవచ్చు.[2] ఆ రోజుల్లో స్త్రీలు చాలా చిన్న ప్రాయంలోనే పెళ్ళిచేసికొని యౌవ్వన ప్రాయం వచ్చేసరికి పిల్లలను కంటుండేవారు.

ఆమె నవయౌవ్వనంలోనే ఉన్న వనితగా నేను గమనిస్తున్నాను. ఆమె పెళ్ళి చేసుకొన్నది ఒక చక్కని మగబిడ్డను కన్నది. ఎంతో ప్రభావిత భవిష్యత్తు ఆమెముందున్నది, కాని విధి ఆమెను వంచించింది. మంచి యౌవ్వన ప్రాయంలోనే ఆమె భర్త చనిపోవడం జరిగింది. ఒడిలో చిన్న బిడ్డ భారం తన నెత్తిన పడింది. తనకు పెట్టి పోషించే నాధుడెవరూ తన యింటలేరు. దానికితోడు ప్రచండమైన కరువు దేశంలో వాటిల్లింది. వాస్తవానికి ఆమె దగ్గర ఏమి లేదు. తన దగ్గర ఉన్న ఆ కొద్దిదానితో రోజు రోజు దినమొక గండంగా గడుపుకుంటూ వచ్చింది. ఇక మిగిలిందేమి లేదు ఆ పిడికెడు పిండి ఏదో కొన్ని చుక్కల నూనె. వాస్తవానికి ఆమె మంచి యౌవ్వనంలో ఉన్నా పరిస్థితులు ఆమెను యిలా చేసినందుకు ఆమెలో వృద్ధాప్యం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. పాలిపోయిన ముఖం, చిక్కిపోయిన చెక్కిళ్ళు, ఆమె ఆకారం .... అస్థిపంజరంలాంటి చేతులమీద చర్మం వేలాడింది. యిక జీవితంలో నిరాశ చోటు చేసుకుంది. ఏ క్షణంలో నైనా చావును ఆహ్వానిస్తూ జీవచ్ఛవంలా బ్రతుకీడుస్తుంది ఆమె.

ఇక్కడొక సత్యాన్ని మనం నొక్కి వక్కాణించవలసి ఉంది: పరలోకానికి తెలుసు, మరియు *పరలోకం బాధ్యత కల్గివుంది!*

బైబిల్లోని పాత, క్రొత్త నిబంధనల్లో, విధవరాండ్ర పట్ల పరలోకానికి గల బరువు బాధ్యతల గురించి ఎంతో వివరంగా వివరించబడియున్నది. నిర్గమకాండము 22:22 ఈ విధంగా ఆజ్ఞాపిస్తుంది, "విధవరాలినైనను దిక్కులేని పిల్లలనైనను బాధపెట్ట కూడదు." ద్వితీయోపదేశకాండము 14, 16, 24 మరియు 26 అధ్యాయాల్లో పరదేశులకు, తండ్రిలేని వారికి, విధవరాండ్రకు ప్రత్యేకమైన శ్రద్ధ చూపించవలసిందిగా చెప్పబడింది. తన కుమారుని పోగొట్టుకున్న నాయీను విధవరాలిపట్ల యేసు ప్రభువుకున్న కరుణా కటాక్షాల గురించి గుర్తు చేసుకుందాం (లూకా 7 అధ్యాయం). ఆ కథనుండి మరిన్ని వివరాలు మనకు లభిస్తున్నాయి: "ఆమె ఒక విధవరాలు" (12 వచనం). యాకోబు 1:27లో పవిత్రమును నిష్కళంకమునైన భక్తి గురించి ఉత్తేజితుడైన రచయిత వ్రాస్తూ, "దిక్కు లేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు" అంటున్నాడు.

పరలోకానికి విధవరాండ్రపట్ల బరువు బాధ్యతలు శ్రద్ధవున్నదన్నట్లు ఏదో సహజంగా చూచాయిగా ప్రస్తావించబడలేదు; గాని ఆ విషయం ప్రత్యేకంగా సూటిగా నొక్కి వక్కాణించ బడింది. 1 రాజులు 17లో కంటె లూకా 4 అధ్యాయంలో మనకింకా లోతుగా వివరించ బడింది. కపెర్నహూములో ఒక గొప్ప అద్భుతం చేయడానికి యేసు సవాలు చేయబడినాడు. ఈ సందర్భంలో ఆయన జవాబిస్తూ ఈ సూచక క్రియలు, మహత్కార్యాలు ఏదో కారణం లేకుండా చేయబడలేదు. ఒక నిర్దిష్టమైన ఉద్దేశంతోనే చేయబడుతున్నాయి అని చెప్పాడు. తర్వాత దీన్ని వివరంగా తెలియజేస్తూ యిలా అంటున్నాడు:

> ఏలీయా దినములయందు మూడేండ్ల ఆరు నెలలు ఆకాశము మూయబడి దేశమందంతటను గొప్ప కరవు సంభవించినప్పుడు, ఇశ్రాయేలులో అనేకమంది విధవరాండ్రుండినను, ఏలీయా సీదోనులోని సారెపతు అను ఊరిలో ఉన్న యొక విధవరాలియొద్దకే గాని మరి ఎవరి యొద్దకును పంపబడలేదు (లూకా 4:25, 26).

ఏలీయా సారెపతుకు పంపబడడం కేవలం ఏలీయాకు సహాయం చేయడానికి కాదు గాని ఒక విధవరాలి క్షేమార్థమై పంపబడినాడు అంటూ యేసు అన్నాడు. దేవుడు ఆమెను ఎంపిక చేశాడు. ఆమె బాధలు దేవుడు చూచాడు. దేవుడు ఆమెకు సహాయం చేయాలనుకున్నాడు.

ప్రస్తుతం మీ మీ కుటుంబాల్లో ఏలాంటి సమస్యల్లో మీరున్నారో నాకు తెలియదు. బహుశ మీరొక క్రైస్తవ భర్తగా లేక భార్యగా, క్రైస్తవ తండ్రిగా తల్లిగా మీ మీ పరిధిలో సతమతమవుతుండవచ్చు. మీరు మీకున్న భయంకరమైన వత్తిడులతో కృంగిపోతూ మిమ్ములనెవరు ప్రోత్సాహించి అభినందించేవారు (లేక) కూడ లేక మీరు మీ సహచారినీ సహచారునితో మీ పిల్లలతో మీ సమయాన్ని మీ శక్తి సామర్థ్యాలను పంచుకోలేక, చేయూతనివ్వలేని స్థితిలో యుండియున్నారేమో. నీకు నీ భార్యతో లేదా నీ భర్తతో సంబంధ బాంధవ్యాలు పూర్తిగా అడుగంటిపోయిన స్థితిలో ఉండి యిక ఇప్పుడు మిగిలిందెల్లా ఆ రోజున మీరు సర్వశక్తిమంతుడైన దేవుని సన్నిధిలో చేసిన వివాహపు ఒప్పందాల తీర్మానాలతో కూడిన ఆ వివాహపు ఒప్పందాల కాగితంతాపు యిక ఏది మీ చేతుల్లో మిగిలియుండక పోయివుండవచ్చు. దేవుని కుటుంబంతో మీ సంబంధాన్ని తెగతెంపులు చేసుకొనేటంత వత్తిడులు మీ కుటుంబాల్లో ఉండియుండవచ్చు.

మరో ప్రక్క ఆర్థిక సమస్యలు, మీరు చెల్లించాల్చిన బాకీ డబ్బులు బోలెడన్ని రోజురోజుకు

పెరిగి పోవడం, ఇంట్లో తిండి గింజలు కరువై పోవడం, ఆహార సమస్య ఆర్థిక సమస్య మోపెడంతగా పెరిగిపోవడం. ఒకవేళ మీ ఆరోగ్యం దెబ్బతినడంవల్ల మీ యింట్లో అందరిమీద వత్తిడి రావడం నీ ద్వారా వాళ్ళు బాధపడడం. ఒక వేళ నిన్నెవరో కించపరచారు బాధపరచారు ఆ గాయం యిక మానదు అన్నంతగా నీవు కృంగిపోయి యుండవచ్చు. ఒక వేళ గృహంలో ఎదిగిన పిల్లలను క్రమశిక్షణచేయలేక, వారు నీ అదుపు, ఆజ్ఞల్లో లేక పరిస్థితులు చేయి జారిపోయియుండవచ్చు, ఒక క్రైస్తవ తండ్రిగా తల్లిగా నీవు వ్యవహరించడంలో విఫలమైయుండవచ్చు. ఒకవేళ మీ ఎదిగిన పిల్లల విషయం నీవు ఏడ్చి ఏడ్చి యిక ఏడ్చినా ప్రయోజనం లేదు అన్న స్థితిలో నీవుండి యుండవచ్చు. ఒకవేళ నీవనుకొనుచుండవచ్చు. ఎవరూ నన్ను అర్థంచేసుకొనేవారు లేరు. నీవెలాంటి బాధలవలయంలో చిక్కుకొని సతమతమవుచున్నావో యితరులకు అర్థం కావడంలేదేంటి అనే హృదయవేదన నీకు యుండవచ్చు.

ఇలాంటి సందర్భాల్లో దేవునికి తెలుసు, దేవుడు అర్థంచేసుకుంటాడు. దేవుడే నా పట్ల బాధ్యత కలిగియున్నాడు అని భావించడం ఎంత అద్భుతంగా ఉంటుందో ఎరిగియున్నాము?

## పరలోకపు షరతులు

ఇక పరలోకపు షరతులు గమనిద్దాం. పరలోకం సహాయం చేయాలని ఉంది, కాని కొన్ని కొన్నిరకాల గృహాలకే సహాయం చేయగలదు. లూకా 4వ అధ్యాయంలో దేవుడు అనేక విధవరాండ్రలోనుండి ఈమెను ప్రత్యేకపరచుకొన్నాడు అని అర్థమవుతుంది (25, 26 వచనాలు). దేవుడు ఒకవేళ మధ్యస్థంగా చేసియుండవచ్చు కాని దేవుడు ఒకరి ప్రవర్తన పై ఆధారపడి ఎంపిక చేసుకుంటాడు; బహుశ యిప్పటి పరిస్థితి అదేనేమో – ఇక్కడ వాక్యంలో గృహం ఎలాగుండాలో వివరించబడింది:

మొదటిగా, అది యిచ్చే గృహంగా ఉండాలి.

"త్రాగుటకై పాత్రతో కొంచెము నీళ్ళు తీసికొని రమ్మని ఏలీయా అన్నాడు" (1 రాజులు 17:10), ఆ విధవరాలు తేవడానికి వెళ్ళింది (11 వచనం). వాస్తవానికి ఆమె చావు బ్రతుకుల్లో ఉంది, కాని ఎడారి మార్గం దాటుకొంటూ సుదూర ప్రయాణం చేసి అలసి దప్పికతో ఉన్న అతనికి నీళ్ళు యివ్వడానికి నిరాకరించలేదు.

కొన్ని గృహాలు ఎప్పుడూ పొందే గృహాలుగానే ఉన్నాయి; ఆ వాతవరణంలో ఉంటున్నవారు కొందరు యిచ్చే వాతావరణంలోవున్నారు. కాని ఈ గృహం యిచ్చే వాతావరణంలో ఉంది.

ప్రవక్తలను చేర్చుకొనుట అనే విషయంలో యేసు ప్రభువు ప్రస్తావించుచున్నప్పుడు బహుశ ఈ విధవరాలి గురించి తన మనసులో తలంచుచుండి యుండవచ్చు:

> ప్రవక్త అని ప్రవక్తను చేర్చుకొనువాడు ప్రవక్త ఫలము పొందును; నీతిమంతుడని నీతిమంతుని చేర్చుకొనువాడు నీతిమంతుని ఫలము పొందును. మరియు శిష్యుడని యెవడు చిన్న వారిలో *ఒకనికి గిన్నెడు చన్నీళ్లు మాత్రము త్రాగనిచ్చునో* వాడు తన ఫలము పోగొట్టుకొనడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను (మత్తయి 10:41, 42; నొక్కిచెప్పింది నాది).

రెండవది, అది ఒక విశ్వాస గృహమైయున్నది.

ఒక అప్పము నాకు తెమ్మని ఏలీయా ఆ విధవరాలును అడిగినప్పుడు ఆమె ఏమి చెప్పింది: "*యెహోవా జీవము తోడు* నా దగ్గర అప్పము లేదు" (12 వచనం; నొక్కి చెప్పింది నాది). ఇక్కడ "ప్రభువు" అనే మాట దేవుడు అన్న భావంలోనికి అనువదించబడినది. సారెపతు వాస్తవానికి కానానులో లేనప్పటికి, దానికి దాపులోనేయున్నది. దాని నివాసులు ఇశ్రాయేలు దేవుని గూర్చి ఎరుగనివారు కాదు. తర్వాత ఏలీయా తనకు చెప్పినట్లు ఆమె చేసింది, ఎందుకంటె దేవుడే తనకు ప్రత్యక్షంగా ఆ విధంగా చేయడానికి ఆజ్ఞాపించియున్నాడు అని నిశ్చయించుకుంది. ఇక్కడ ఆమె విశ్వాసం పరీక్షించబడింది, ఆటంకం కలిగే పరిస్థితికి వచ్చిందిగాని ఆ సమయంలో ఆమె తన జీవితాన్ని తన కుమారుని జీవితాన్ని నిజమైన దేవుని చేతుల్లో పెట్టింది.

ఒకసారి యేసు వ్యక్తిగత పరిచర్యలో ఈ విధవరాలు నివసించిన సారెపతు అను ఊరికి వెళ్ళినాడు. అక్కడ సురోఫెనికయ స్త్రీ ఆయనకు తారసపడింది. ఈ అన్యురాలైన స్త్రీ – యేసునొద్దకు వచ్చి, "ప్రభువా, దావీదు కుమారుడా, నన్ను కరుణింపుము; నా కుమార్తె దయ్యముపట్టి, బహు బాధపడుచున్నదని కేకలువేసెను" (మత్తయి 15:22). యేసు ఆమెను లెక్క చేయనట్టు కనిపించెను; యేసు ప్రభువు శిష్యులు ఆమెను అక్కడనుండి పంపి వేయడానికి ప్రయత్నించారు. కాని, ఆమె "ప్రభువా నాకు సహాయం చేయండి" అంటు తన కుమార్తె పక్షంగా బ్రతిమాలాడింది (25 వచనం). యేసు ఆమెను కొంత నిరుత్సాహపర్చి హేళన చేసినట్టుగా ప్రవర్తించాడు. అలాంటప్పుడు ఆమె, "నేను నిన్ను అడిగేదల్లా ఆ ఒక్క రొట్టె ముక్క మాదిరియైన నీ శక్తి" అని (26, 27 వచనాలు). వెంటనే యేసు, "అమ్మా *నీ విశ్వాసము గొప్పది; నీవు కోరినట్టే నీకు అవును గాక*"అని ఆమెతో చెప్పెను" (28 వచనం; నొక్కి చెప్పింది నాది). ఆ యొక్క అన్య దేశములో నిజమైన దేవుని పట్ల విశ్వాసం ఎంత ప్రబలిందో నాకు తెలియదు గాని, యిక్కడ ఈ స్త్రీలో ఆ విశ్వాసాన్ని గమనించ గల్గుచున్నాము, ఇది ఆ రోజున సారెపతు విధవరాలిలో కనబడిన విశ్వాసమే.

ఈ రోజున అనేక విశ్వాస గృహాలు మనకవసరం. కీర్తనకారుడు చెప్పిన రీతిగా, "నీ మార్గములు యెహోవాకు అప్పగింపుము, నీవు ఆయనను నమ్ముకొనుము, ఆయన నీ కార్యము నెరవేర్చును" (కీర్తనలు 37:5).

మూడవదిగా, అది ఒక విధేయతా గృహము.

ఏలీయా నీటికొరకు అడిగియున్నాడు. తర్వాత మనం చదివేదేమనగా:

> ఆమె నీళ్లు తేబోవుచుండగా అతడామెను మరల పిలచి – నాకొక రొట్టెముక్కను నీ చేతిలో తీసికొని రమ్మని చెప్పెను. అందుకామె – నీ దేవుడైన యెహోవా జీవముతోడు తొట్టిలో పట్టెడు పిండియు బుడ్డిలో కొంచెము నూనెయు నాయొద్దనున్నవే గాని అప్పమొకటైన లేదు, మేము చావకముందు నేను ఇంటికి పోయి వాటిని నాకును నా బిడ్డకును సిద్ధము చేసికొనవలెనని కొన్ని పుల్లలు ఏరుటకై వచ్చితిననెను. అప్పుడు ఏలీయా ఆమెతో ఇట్లనెను – భయపడవద్దు, పోయి నీవు చెప్పినట్లు చేయుము; అయితే అందులో నాకొక చిన్న అప్పము మొదట చేసి నాయొద్దకు తీసికొనిరమ్ము, తరువాత నీకును నీ బిడ్డకును అప్పములు చేసికొనుము. భూమి మీద యెహోవా వర్షము కురిపించువరకు ఆ తొట్టిలో ఉన్న పిండి తక్కువకాదు, బుడ్డిలో నూనె అయిపోదని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చియున్నాడు అనెను అంతట ఆమె వెళ్ళి ఏలీయా చెప్పిన మాటచొప్పున చేయగా ... (11–15 వచనాలు).

ఈ వాక్యభాగాన్ని మనం యింకా లోతుగా గ్రహించి ఆనందించాలంటే దీని యొక్క పూర్తి వివరణాత్మక చిత్రాన్ని తిలకించాలి. ఈ విధవరాలు యూదురాలు కాదు ("నీ ప్రభువైన దేవుడు" అని ఆమె అనడం మనం గమనించగలం). ప్రవక్త దుస్తుల్లో ఒక మనుష్యుడు ఎక్కడనుండి వూడిపడ్డాడో అకస్మాత్తుగా ప్రత్యక్షమయ్యాడు. రావడం రావడంతో అతడు చేసిన మొదటి విషయమేమంటే ఆమె తన తొట్టిలో ఉన్న పిండి వైపుగాని బుడ్డిలో ఉన్న నూనె వైపు గాని అసలు చూడనే చూడవద్దని ఆమెను హెచ్చరిక చేశాడు. మానవతా రీత్యా చూస్తే ఈ అడవి మనిషిలా ఉన్న వ్యక్తి చెప్పేది అందరూ పెడ చెవినిబెడతారు, ఒట్టి పిచ్చి మాటలు అంటూ భావించవచ్చు. కాని ఆమె మాత్రం అతను చెప్పినట్లు *చేసింది*! ఔను ఆమె ఒక విధేయురాలు.

దేవుని చిత్తాన్ని నెరవేర్చడానికి సమర్పించుకున్న గృహాలు ఈ రోజుల్లో ఎంతగా అవసరమైయున్నాయో గ్రహించుకుందాం!

నాల్గవదిగా, అది నిస్వార్థ గృహం.

ఈ గృహం ఎలా నిస్వార్థమైనదో అన్న విషయాన్ని పూర్తిగా గ్రహించడాని కోసం ఆ గృహం యొక్క కొన్ని లక్షణాలను సంక్షిప్తంగా వివరించుకుందాం. *ఏలీయా, అగ్ని ప్రవక్త* అనే గ్రంథ రచయిత జె. ఆర్. మెక్‌డఫ్ గారు ఈ గృహం గురించి వ్రాస్తూ, "విశ్వాసము నిస్వార్థము ఈ రెండు లేఖన భాగాల్లో సమాంతరంగా ఉంటాయి. ఆమె ఏలీయా యొక్క విన్నపాన్ని విన్న వెంటనే పరుగెత్తి పోయింది. అతని క్లిష్ట పరిస్థితినుండి కాపాడింది. అంటే తన యింటి అలమరలోని తన ఆఖరి ఆ కొద్ది ఆహారపు ముద్దలో అతనికి కూడ పాలు పంపులు పొందడానికి అతనికి అనుమతి యిచ్చింది" అని అన్నాడు.[3]

ఇక్కడ మరొక విధవరాలి గురించి లేఖన భాగాల్లో మనం గుర్తు చేయబడుచున్నాము. ఆమె ఎవరో కాదు మార్కు సువార్తలో 12వ అధ్యాయంలో రెండు కాసులు కానుక వేసిన ఆ బీద విధవరాలు. ఈ రోజున ఎవరైనా మనలను సహాయం కోరితే, మనం మనకున్న విస్తారమైన వినోదాలకోసం ఉన్న సొమ్మునుండి వారికోసం కొంత వదులుకొనడానికి బహుగా గొణిగి సణుగుకుంటాం, కాని యిక్కడ ఈ విధవరాలు మరియు సారెపతు విధవరాలు వారికున్న సమస్తాన్ని యిచ్చారు.

ఇక్కడ నిస్వార్థత అనేది ఎంత శ్రేష్ఠమైన విషయము అనే దాన్ని గ్రహిస్తున్నాను! దేవుడిలాంటి నిస్వార్థ గృహాలనే ఎంతగా ఆశీర్వదిస్తాడో మాటలతో వివరించలేం. అంటే ఏ గృహమైతే మరి మరి స్వార్థం కోసం కాకుండ యితరుల క్షేమార్థం కోసం నిలుస్తాయో అలాంటి గృహాలను దేవుడు ఆశీర్వదిస్తాడు. ఒకని నొకడు తనకంటే యోగ్యుడని ఎంచుతారో వారిని (ఫిలిప్పీయులకు 2:3); ఇతరుల సంతోషంకోసం నిలబడే గృహాలు కావాలి ఈనాడు.

## పరలోకపు వాగ్దానం

సారెపతు విధవరాలితో ఏలీయా మొదటి అప్పము తనకు చేసి తీసుకొని రమ్మని అడిగి నప్పుడు, అలా దేవుడే చెప్పాడు అంటూ, "దేవుడు భూమిమీద వర్షము కురిపించే వరకు ఆమె తొట్టిలోని పిండియు అయిపోదు బుడ్డిలోని నూనే అయిపోదు" అని అభయమిచ్చాడు (1 రాజులు 17:14). అది ఆమెకు పరలోకపు వాగ్దానం. ఆ వాగ్దానాన్ని దేవుడు ఘనపరచి గౌరవించాడా? 15 మరియు 16 వచనాలు ముందుకు చదువుకుందాం:

> అంతట ఆమె వెళ్ళి ఏలీయా చెప్పిన మాట చొప్పున చేయగా అతడును ఆమెయు ఆమె యింటి వారును అనేక దినములు భోజనము చేయుచు వచ్చిరి. యెహోవా ఏలీయా ద్వారా సెలవిచ్చిన ప్రకారము తొట్టిలో ఉన్న పిండి తక్కువ కాలేదు, బుడ్డిలో ఉన్న నూనె అయిపోలేదు.

ప్రతిరోజు ఆ తొట్టిని ఖాళీచేస్తారు, ఆ బుడ్డిని ఖాళీచేస్తారు. మరలా మరుసటి రోజుకు కావలసినంత వారికి ఉంటుంది. అలా మరుసటి దినము కూడ ఖాళీగా ఉంచి ఉన్న తొట్టియు బుడ్డియు తర్వాత దినం కోసం మరలా సిద్ధంగా ఉంటాయి. ఏదో ఒక్క సారే ఒక అద్భుతము కాదు; ప్రతి రోజూ ఒక అద్భుతమే. ఆహా! పరలోకం ఈ గృహాన్ని ఎంతగా ఆశీర్వదించింది!

నిజమే, వేరేవేరే రకాల ఆహారాలు కాదనుకోండి. ఇక్కడ ఈ పిండిలో ఆ నునెలో ఏ రకాల వంటకాలు చేయగలరు చెప్పండి? బిస్కెట్‌లు, కొన్ని సార్లు వారికి బిస్కెట్‌లు, మంచినీరు మాత్రమే ఉదయం ఫలహారంగా ఉండేది, అదే రాత్రికి కూడ భోజనం. మా కుటుంబం 1973లో యూరప్ దేశం వెళ్ళినప్పుడు నలుబదియైదు రోజులు *ఒక రోజుకు #5-10 యూరోపునకు* అనే పుస్తకాన్ని ఉపయోగించుకొని[4] ఏమి భుజించామో నా అనుభవం గుర్తొస్తుంది. మేము జున్ను, పళ్ళు, రొట్టెలు ఎంత తిన్నామె చెప్పలేము. తిని తిని విసుగు పుట్టిన నా కుమార్తెలు ఒక పాట పేరడి చేసి: "ఉదయం జున్ను, సాయంత్రానికి జున్ను, రాత్రికి జున్ను జున్నే జున్ను"[5] అంటు వ్రాశారు.

బహుశ తిన్నదాన్నే తింటు యిక యే యితర రకాలు లేకపోయినప్పటికి ఆ విధవరాలు దేవుని ఆశీర్వాదాలను అభినందించకుండ ఉందా చెప్పండి? గమనించండి, రోజు రోజుకు ఆమె ముఖంలో కళ శరీరంలో యౌవ్వనం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. యిక ఆమె బుజ్జిబాబుగాడు మంచి శరీర ఆరోగ్యాలతో దృఢంగా తయారవడం జరిగింది. చక్కగా కేరింతలు కొడుతూ గంతులేస్తున్నాడు. చక్కగా ఎండలో ఆడుకుంటున్నాడు. ఇక ఆమె ఆ బిస్కెట్ల పిండిని గంటెపెట్టి త్రిప్పుతూ ఎంతో చక్కని పాట పాడడం వింటున్నాం:

> యెహోవా నన్ను ప్రేమించుచున్నాడు!
> అది నాకు బాగా తెలుసు,
> ఈ బిస్కెట్లే
> ఆ విషయాన్ని చెబుతున్నాయి.[6]

ఒకరు నిజంగా ఆశీర్వదించబడడమంటే వారికి కావలసిందేదో పొందడం కాదుగాని మరి అవసరమైనదేదో దొరకడం.

నీవు గనుక క్రైస్తవునివై క్రైస్తవరాలివైయున్నట్టయితే, మేము మాట్లాడుచున్న వ్యక్తిలాంటి దానివైయుంటే – విశ్వాసం కలిగిన వ్యక్తి, యివ్వడం అనే బుద్ధి కల్గిన వ్యక్తి విధేయురాలైన వ్యక్తి, నిస్వార్థపరురాలైన వ్యక్తి. యిలాంటి వ్యక్తి నీవైనట్లైతే దేవుడు నీ కుటుంబానికి కొన్ని కొన్ని వాగ్దానాలు చేస్తున్నాడు. లూకా 6:35, 38 చూడండి:

> ... మేలుచేయుడి, అప్పు ఇయ్యుడి; అప్పుడు మీ ఫలము గొప్పదై యుండును, మీరు సర్వోన్నతుని కుమారులై యుందురు. ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగ జారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు, మీరు ఏ

కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడును.

ఈ వాగ్దానం సారెపతు విధవరాలికి యివ్వబడినట్లుగా లేదా? మనం చూచినట్లుగా ఆ వాగ్దానాన్ని దేవుడు నిలబెట్టుకున్నాడు. ఇప్పుడు యేసు అంటున్నాడు, “ఆ వాగ్దానమే ఈ రోజున మీ పట్ల నెరవేరుస్తాను!” అని.

మత్తయి 25:34లో యిలాంటి వాగ్దానాన్నే మనం చూస్తున్నాం, తన కుడి ప్రక్క ఉన్నవారితో యేసు యిలా అంటున్నాడు, “నా తండ్రిచేత ఆశీర్వదింపబడినవారలారా, మీకొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి” (మత్తయి 25:34). వారెందుకు ఆశీర్వదించబడినవారు? ఒకే కారణం 35వ వచనంలో ఉన్నది: “నేను ఆకలిగొంటిని, మీరు నాకు భోజనము పెట్టితిరి; దప్పిగొంటిని, నాకు దాహమిచ్చితిరి.” మరియు 40వ వచనంలో, “మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరి.”

ఒక గృహానికి కావలసిన అనుదిన అక్కరల విషయమై యేసు ఒక విస్తృతమైన వాగ్దానం చేస్తున్నాను: “ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును” (మత్తయి 6:33). ఇక్కడ “అవన్నియు” అన్న మాట, ఆహారము, నీరు, వస్త్రము, మరియు జీవితానికి కావలసిన అత్యవసరతలు అని అర్థము. నీవు కోరుకొన్నవన్నీ కలిగి ఉండకపోవచ్చు కాని నీకు కావలసినవన్నీ నీవు కలిగి ఉంటావు.

ఈ రోజున మన అవసరతలు ఆ రోజున సారెపతు విధవరాలుకు దేవుడు అద్భుతంగా చేసినలాంటివి కావని మనం గ్రహించాలి. దేవుడు సృష్టిని చేసిన తర్వాత, మానవ చరిత్రలో మూడు ప్రధానమైన కాలాలున్నాయి; దాంట్లో ఏలీయాయు అతని తరువాత వచ్చిన ఎలీషా. అంటే మిగతా కాలమంతటిలో దేవుడు చేతులు ముడుచుకొని కూర్చున్నాడని కాదు. మిగతా సమయమంతా దేవుడు *భవిష్యత్ జాగ్రత్త వహిస్తూ* (దేవుని అనుగ్రహం ద్వారా) తను సృష్టించిన లోకంలోని తన ప్రజలకు కావలసింది యిస్తూ పోషిస్తున్నాడు. అయినప్పటికి, దేవుడు ఈ రోజు వరకు పనిచేస్తూనే ఉన్నాడు, అద్భుతంగా కాదు గాని భవిష్యత్తు నిమిత్తం నిర్వహిస్తున్నాడు. దేవుడు మహా అద్భుతాలు చేయకపోయినా, ఆయన తన ప్రజలకు సమకూర్చుచున్నాడు. మనకు తప్పక సమకూర్చుతాడు. అలా సమకూర్చుతానని వాగ్దానం చేసుకున్నాడు:

> భయపడకుము నేను నీ దేవుడనై యున్నాను దిగులుపడకుము నేను నిన్ను బలపరతును, నీకు సహాయము చేయువాడను నేనే నీతియను నా దక్షిణ హస్తముతో నిన్ను ఆదుకొందును (యెషయా 41:10).

## ముగింపు

ఇక్కడ ఈ సారెపతు విధవరాలి కథనుండి మనం నేర్చుకున్నది మన వ్యక్తిగత జీవితానికి పొందుపరచుకుందాం. దేవుడు మనలనొక్కొక్కరిని ఆశీర్వదిస్తాడు. ఆయన మనలను ఆశీర్వాదించాలంటే, మనం *విధేయులమై యుండాలి*, యేసు యిలా అన్నాడు, “నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక – ప్రభువా ప్రభువా, అని నన్ను పిలుచుట ఎందుకు?” (లూకా 6:46). దేవుడు నిన్ను ఆశీర్వదించడానికి నీవు అర్హతగల జీవితం జీవిస్తున్నావా?

సూచనలు

[1]చూడు ఆదికాండము 38:14, 19; ద్వితీయోపదేశకాండము 24:17. [2]చూడు 1 రాజులు 17:19. [3]J. R. MacDuff, *Elijah, the Prophet of Fire* (Grand Rapids: Baker Book House, 1956), 59. [4]ఈ పుస్తకమును వాస్తవానికి *యూరప్‌నకు $45 ఒక రోజుకు!* అని కనుగొన్నాను. [5]"ఉదయమున పంచదార" అనే స్వరముతో. [6]ఈ చిన్న పాటను "యేసు నన్ను ప్రేమించుచున్నాడు" అనే గీతముయొక్క స్వరాన్ని ఉపయోగించి పాడవచ్చు.

## దృశ్య సాధనాల-నోట్స్

ఒక సామాన్యమైన వాస్తవిక పాఠాన్ని నీవు బోధించేటప్పుడు, ఆ విధవరాలు వంట చేసుకొంటూ అప్పుడప్పుడు ఆ పాత్రలో గంటెపెట్టి తిప్పుతూ, కదిలిస్తూ తదణుగుణంగా సంగీతం పాడుతూ ఉన్నట్లు మీరు "యేసు నన్ను ప్రేమిస్తున్నాడు" అనే పాట పాడుకుంటూ యాక్షన్ చేయండి. నీవు ఒకవేళ మైక్‌వాడుతుంటే ఆ వంట పాత్ర శబ్దం వినబడేటట్టు చేస్తుండుము.

## పాఠం యొక్క సంక్షిప్త వర్ణన

**పరిచయం**

A. అగ్ని గుండము గుండా దాటుట అనేది బైబిల్లో తరచుగా వాడబడింది. యిలా అగ్ని గుండా దాటడం అనేది మహాభయంకర అనుభవం. కాని దానికి తట్టుకున్నదేదైనా చాలా దృఢమైనది, మహా గొప్ప విలువగలది.
   1. ఈ రోజున అగ్ని గుండం అనుభవం ద్వారా వెళుతుంది ఎవరయ్యా అంటే ఒక గృహం. శ్రమలు అనే ఆటుపోట్లకు తట్టుకొని నిలబడిన గృహమే ఈ రోజుల్లో గొప్ప గృహము!
   2. "సారెపతు" అనగా "అగ్ని గుండము" లేక "లోహము కరిగించు మూస" అని అర్థము.
      (a) ఏలీయాకు సారెపతు గొప్ప అగ్ని గుండమే.
      (b) సారెపతు విధవరాలికి కూడ ఒక అగ్ని గుండమే మరి ముఖ్యంగా.

B. ఈ చిన్న పాఠంలో సారెపతులో ఆ చిన్న కుటుంబాన్ని దేవుడెలా ఆశీర్వదించియున్నాడో అదే రీతిగా మన మన కుటుంబాలను కూడ ఆశీర్వదించగలడు.

**I. పరలోకపు పరామర్శ**

A. మన కథలో ఒకసారి వెనక్కు వెళదాం.
   1. ఇక్కడ ఈ వాగు ఎండిపోయినప్పుడు, దేవుడు ఏలీయాను సారెపతుకు పంపించాడు (1 రాజులు 17:8-10).
   2. అతనక్కడకు వెళ్ళినప్పుడు ఏలీయాకు దేవుడు తెలియచేసిన విధవరాలు చావడానికి సిద్ధంగా ఉన్నది (1 రాజులు 17:10, 12)!

B. ఇక్కడ ఈ విధవరాలిపై మన గమనాన్ని ఉంచుదాం.
   1. ఆమె జీవితంలో అన్ని అడ్డంకులు ఎదురయ్యాయి!
   2. పరలోకానికి తెలుసు, మరియు పరలోకము ఆమెపట్ల చింత కలిగి యున్నది!
      a. పరలోకము ప్రతి విధవరాలి పట్ల చింతకలిగియున్నది (నిర్గమకాండము 22:22; ద్వితీయోపదేశకాండము 14, 16, 24, 26; లూకా 7:12; యాకోబు 1:27).
      b. పరలోకము *ఈ* విధవరాలిపట్ల ప్రత్యేకమైన చింతకలిగియున్నది (లూకా 4:25, 26).

C. నీ కుటుంబంలో ఏ కష్టాలను నీవు యిప్పుడు ఎదుర్కొనుచున్నావు. ఆ విషయం పరలోకానికి బాగా తెలుసు, పరలోకానికి బాధ్యతయున్నది!

**II. పరలోకపు షరతులు.** పరలోకము ఈ కుటుంబానికి సహాయం అందిస్తుంది ఎందువలననగా:

A. అది యిచ్చే గృహము (1 రాజులు 17:10, 11; చూడు మత్తయి 10:41, 42).

B. ఇది విశ్వాస గృహము (1 రాజులు 17:12; చూడు మత్తయి 15:22, 28; కీర్తనలు 37:5).

C. అది ఒక విధేయతా గృహము (1 రాజులు 17:11–15).

D. అది నిస్వార్థ గృహము (మార్కు 12; ఫిలిప్పీయులకు 2:3).

**III. పరలోకపు వాగ్దానం**

A. ఆ విధవరాలును ఏలీయా తనకొక అప్పము చేసుకుని రమ్మని అడిగినప్పుడు, ఆమెతో ఆమెపట్ల ఉన్న పరలోకపు వాగ్దానాన్ని తెలియచేశాడు (1 రాజులు 17:14).
   1. దేవుడు ఆ వాగ్దానాన్ని గౌరవపరచాడు, నిలుపుకున్నాడు (1 రాజులు 17:15, 16).
   2. వారి ఆహారంలో అంత కొత్తదనమేమి ఉండకపోయివుండవచ్చు కాని ఆ విధవరాలుకు అదేమి సమస్యగాలేదు. కాని ఆమె కుటుంబం గురించి శ్రద్ధ తీసుకొనబడింది! “మనం గనుక నిజంగా ఆశీర్వదించబడవలెనంటే మనమేమి కోరుకొంటామో అది పొందడం కాదు గాని, ఒకనికి ఏమి *కావాలో* అది *పొందడం.*”

B. నీవు గనుక క్రైస్తవుని అనగా మనం యిప్పటివరకు మాట్లాడుకున్న వ్యక్తి లాంటివానివి. దేవుడు నీ పట్ల నీ కుటుంబంపట్ల కొన్ని వాగ్దానాలు చేస్తున్నాడు?
   1. అనేకమైన దేవుని వాగ్దానాలు, ఆయన ఈ బీధ విధవరాలుకు చేసిన వాగ్దానాలవలె ఉంటున్నాయి: లూకా 6:35, 38; మత్తయి 25:34, 35, 40. మన గృహము యొక్క ఇక అనుదిన అక్కరలు, అవసరాల నిమిత్తం

మనకొక వాగ్దానమున్నది మత్తయి 6:33.

2. ఈ రోజున అవసరతలు ఏలీయా రోజుల్లో చేసిన అద్భుతముల కంటె వాస్తవాలుగా ఉన్నాయి. దేవుడు తన ప్రజలను గూర్చి యిప్పటికి శ్రద్ధవహించుచున్నాడు (యెషయా 41:10)!

